

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

బెంగళూరు జోరు..

చెన్నైకి హ్యాట్రిక్ పరాభవం



సంపుటి : 14 | సంచిక :97 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 06-04-2026 | పేజీలు :12 | వెల :03/-







## తిరుమలలో పెరిగిన రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వారాంతంకావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు శనివారం భారీగా తిరుమలకు చేరుకున్నారు. ఆలయ ప్రాంతంతో పాటు...



తిరుమల, ఏప్రిల్ 5 : తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వారాంతంకావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు శనివారం భారీగా తిరుమలకు చేరుకున్నారు. ఆలయ ప్రాంతంతో పాటు మాడవీధులు, కాటేజీలు, ప్రధాన కూడళ్లు రద్దీగా మారాయి. గదులు పొందే కార్యాలయాలు, తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలు, లడ్డూ, అన్నప్రసాద కేంద్రాల్లో కూడా భక్తుల సందడి నెలకొంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లోని 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలోని 9 షెడ్లు సర్వదర్శన భక్తులతో నిండిపోయాయి. కృష్ణతేజ విశ్రాంతి భవనం మీదుగా రింగురోడ్డులో శిలాతోరణం సర్కిల్ వరకు క్యూలైన్ వ్యాపించింది. వీరికి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. అలిపిరి, శ్రీవారిమెట్టు కాలినడక మార్గాలు కూడా రద్దీగా మారాయి. ఇక, ఆదివారం వేకువజామున 5 గంటలకు జారీ చేసే స్లాటెడ్ సర్వదర్శనం (ఎసఎసడీ) టోకెన్ల కోసం భక్తులు తిరుపతిలోని విష్ణు నివాసం, శ్రీనివాసం, అలిపిరిలో భూదేవి కాంప్లెక్స్ వద్ద శనివారం మధ్యాహ్నం నుంచే చేరుకున్నారు.




## 40 వేల కోట్లతో సీమలో హార్టీకల్చర్ హబ్

'రాబోవు రోజుల్లో రాయలసీమలో హార్టీకల్చర్ హాబ్ కోసం రూ. 40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇది భవిష్యత్‌లో ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో బలమైన అభివృద్ధికి దారి తీసే ఎకనామిక్ చైన్ రియాక్షన్‌గా మారుతుంది' అని నంద్యాల జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.

- బలమైన ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి దోహదం
- మోడల్‌కాలనీగా సాగర్‌నగర్ అభివృద్ధి
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనగా ఉన్నా సంక్షేమానికి ఢోకాలేదు: మంత్రి పయ్యావుల కేశవ్

నంద్యాల, ఏప్రిల్ 5 : రాష్ట్ర విభజనతో పాటు వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. సూపర్-6 హామీలను అమలు చేయడంతో పాటు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కానీ ఇవేమీ పట్టనట్టుగా వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి పయ్యావుల విమర్శించారు. శనివారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ భవనంలో 2026-27 బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమం జరిగింది. అనంతరం న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, కలెక్టర్ రాజకుమారి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డితో కలిసి మంత్రి పయ్యావుల మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే.. "రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 3.32 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో రాష్ట్ర అభివృద్ధి, లక్ష్యాలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా కేటాయింపులు చేశాం.



## మన్యంలో భూప్రకంపనలు

### భయాందోళనలో ప్రజలు

ఆంధ్ర ఊటీ అరకు లోయతో పాటు పాడేరు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. శనివారం రాత్రి 11.31 నిమిషాలకు ఈ భూ ప్రకంపనలు వచ్చాయి.

పాడేరు, ఏప్రిల్ 05: ఆంధ్ర ఊటీ అరకు లోయతో పాటు పాడేరు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. శనివారం రాత్రి 11.31 నిమిషాలకు ఈ భూ ప్రకంపనలు వచ్చాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ఇళ్లలోని సామాన్లన్నీ చెల్లచెదురుగా పడిపోయాయి. ఒక్కసారిగా భూమి కంపించడంతో ఇళ్లలోని ప్రజలంతా భయంతో బయటకు పరుగులు తీశారు. ఈ భూకంప తీవ్రత 4.4గా ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. ఒడిశాలోని కోరాపుట్ ప్రాంతంలో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. ముంచంగిపుట్, హుకుంపేట, జోలాపుట్, సుజన్‌కోట తదితర ప్రాంతాల్లో సైతం భూమి కంపించినట్లు తెలుస్తోంది. గతంలో ఈ ప్రాంతంలో ఎప్పుడూ భూకంపం రాలేదని స్థానికులు చెబుతున్నారు.

## జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకొస్తోంది

ఏపీ మంత్రుల తీవ్ర విమర్శలు

తెలుగు జాతిపైన, అమరావతిపైన జగన్‌కు ఎందుకంత కక్ష.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకొస్తోందని పార్థసారథి వ్యాఖ్యానించారు. విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకొస్తోందని పార్థసారథి వ్యాఖ్యానించారు.



విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని అన్నారు. మంగళగిరిలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ..తుగ్లక్ పేరు వినడమే తప్ప చూడలేదని, కానీ జగన్‌ను చూస్తే ఆయనే గుర్తుకొస్తున్నారని చెప్పారు.

## ఏ గన్ వచ్చినా అమరావతిని కదపలేరు

'మావిగన్ కాదు.. ఏ గన్ వచ్చినా అమరావతిని కదిలించలేరు. జగన్‌కు స్క్రిప్ట్ ఎవరిచ్చారో తెలియదు కానీ ఇది రాజకీయంగా ఆయనకు పెద్దనష్టం..

విజయవాడ అర్బన్, ఏప్రిల్ 5 : 'మావిగన్ కాదు.. ఏ గన్ వచ్చినా అమరావతిని కదిలించలేరు. జగన్‌కు స్క్రిప్ట్ ఎవరిచ్చారో తెలియదు కానీ ఇది రాజకీయంగా ఆయనకు పెద్దనష్టం కలిగిస్తుంది' అని బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించటంలో, అమరావతి ఉద్యమ సమయంలో సుజనా చౌదరి అండగా నిలిచినందుకు అమరావతి రైతులు శనివారం కానూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

సుజనా



## బీజేపీ జీరో సీట్ పార్టీ

### –యూడీఎఫ్‌దే గెలుపు: శశిథరూర్

కోజికోడ్: కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీపీ విజయం సాధిస్తుందని ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూడాలని ప్రజలను కోరారు. కోజికోడ్‌లో మీడియాతో ఆదివారంనాడు మాట్లాడుతూ, ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్యనే ప్రధాన పోరు అని, అంతిమంగా యూడీఎఫ్ గెలుస్తుందని చెప్పారు. భారతీయ జనతా పార్టీ పాత్రపై అడిగినప్పుడు కేరళలో జీరో సీట్ పార్టీ బీజేపీ అని సమాధానమిచ్చారు.




## మార్కెట్ మండేన్

పశ్చిమాసియా యుద్ధ జ్వాలల్లో భారత్ సహా ప్రపంచ స్టాక్ మార్కెట్లు మండిపోయాయి. బీఎవీసఈలో సోమవారం ట్రేడింగ్ ఆరంభంలో 2,743.46 పాయింట్లు (3.37 శాతం) పతనమై 78,543.73 వద్ద పశ్చిమాసియా యుద్ధ జ్వాలల్లో భారత్ సహా ప్రపంచ స్టాక్ మార్కెట్లు మండిపోయాయి. బీఎవీసఈలో సోమవారం ట్రేడింగ్ ఆరంభంలో 2,743.46 పాయింట్లు (3.37 శాతం) పతనమై 78,543.73 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసిన సెన్సెక్స్.. చివరికి 1,048.34 పాయింట్ల (1.29 శాతం) నష్టంతో 80,238.85 వద్ద ముగిసింది. నిఫ్టీ 25,000 కీలక మద్దతు స్థాయిని కోల్పోయింది.

## ఇరాన్‌పై రెచ్చిపోయిన ట్రంప్



ఇరాన్‌కు ఇచ్చిన డెడ్‌లైన్ దగ్గరపడుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి రెచ్చిపోయారు. సోషల్ మీడియాలో షాకింగ్ పోస్టు పెట్టారు.(హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ వెనక్కు తగ్గుతున్నట్టు కనిపించకపోవడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోయారు. హోర్ముజ్‌ను తెరవాలంటూ ఇరాన్‌ను ఇష్టారీతిన తిడుతూ నెట్టింట పోస్టు పెట్టారు. మంగళవారం నుంచి ఇరాన్‌లో నరకం తప్పదని హెచ్చరించారు. మునుపెన్నడూ చూడని స్థాయిలో పరిస్థితి దిగజారుతుందని హెచ్చరించారు.'మంగళవారం పవర్ ప్లాంట్స్‌పై దాడులు, బ్రిడ్జ్‌పై దాడులు అన్నీ కలగలిపి ఉంటాయి. ఇలాంటిది మునుపెన్నడూ చూసి ఉండరు. హోర్ముజ్‌ను తెరవకపోతే మీకు నరకం కనిపిస్తుంది.. చూస్తూ ఉండండి' అంటూ బూతులతో ట్రంప్ విరుచుకుపడ్డారు. అమెరికా డెడ్‌లైన్‌ను ఇరాన్ ఖాతరు చేయని నేపథ్యంలో ట్రంప్ నోటికొచ్చినట్టు తిడుతూ సోషల్ మీడియాలో ఈ పోస్టు పెట్టారు. ఇరాన్‌లో చిక్కుకుపోయిన ఇద్దరు పైలట్‌లను అమెరికా సైన్యం తాజాగా కాపాడింది. మునుపెన్నడూ చూడని స్థాయిలో పరిస్థితి దిగజారుతుందని హెచ్చరించారు.'మంగళవారం పవర్ ప్లాంట్స్‌పై దాడులు, బ్రిడ్జ్‌పై దాడులు అన్నీ కలగలిపి ఉంటాయి. ఇలాంటిది మునుపెన్నడూ చూసి ఉండరు. హోర్ముజ్‌ను తెరవకపోతే మీకు నరకం కనిపిస్తుంది.. చూస్తూ ఉండండి' అంటూ బూతులతో ట్రంప్ విరుచుకుపడ్డారు. ఈ నేపథ్యంలో ట్రంప్ మునుపటి డెడ్‌లైన్‌ను మరోసారి గుర్తు చేశారు.

# ఓ మనిషి బతుకును బలిచేయకు సంతృప్తియే జీవన సాఫల్యత

**పల్లె వెలుగు:**



జీవితం విలువైనది. క్షణికావేశానికి గురికావద్దు. బంగారం లాంటి బతుకును బలి చేయద్దు పోరాటమే జీవితానికి హద్దు కావాలి గెలుపు ఓటములు పొగడ్తలు తెగడ్తలు ఆకాశంలో తెప్పల్లాంటివి చీకటి వెలుగులు ప్రకృతి సహజం సమస్యలకు భయపడకు ధైర్యంతో ఎదుర్కోవాలి. సహనాన్ని పెంచుకో
శోధించి సాధించాలి.నేటి కృషియే రేపటి
ఫలితం. సంకల్పమే నీ ఆయుధం మనసు మాయలో
భంధీవి కాకు ఒంటరి తనం వద్దు కలిమిడియే ముద్దు
గతాన్ని తలవకు వర్ధమానాన్ని మరువకు పోలికత్వంలో కూరుకు
పోకు అహం విరిసిన పంజాలో చిక్కుకోకు
బతుకు కన్నీటి దారలలోనే భలిచేయకు
ఆశయే నీఆభరణమైతే ఆందోళన మాయమౌనులే
మనసు మబ్బుల్లో ఒత్తిడి జల్లుల్లో తడిసి ముద్దవుతే
పలకరింపు నీ ఆయుథమైతె ఆత్మవిశ్వాసమేనీ భరోసా
భద్రత అవుతది. నిర్మలత్వం నీ ధరి చేరేను
ఆందోళన అంతరించేను ఆనందం అవతరించేను
కుంగు బాటుతో కుదేలు గాకు ఉల్లాసం ఉత్సాహం
నీజీవన శైలి అవుతే సంతోషం సంతృప్తి
నీ సంపద అవుతుంది సానుకూలతను పెంచుకో
సంతోషాలను పంచుకో వ్యక్తిత్వ వికాసం
పుస్తక పఠనం సజ్జన సాంగత్యం సమాజ సేవ
ఆధ్యాత్మిక చింతన చెంతన చేరిపో ఆత్మవిశ్వాసాన్ని పెంచుకో
మానసిక ఆరోగ్య సంరక్షణతో ఆత్మహత్యలు అరికడుతాం
ఆత్మహత్యలు వద్దు ఆరోగ్యకరమైన జీవనమే ముద్దు
కుటుంబ వ్యవస్థ పునరుద్ధరణ తో ప్రేమ ఆత్మీయత
అనురాగం బంధాలు అనుబంధాల పూతోటలో
మమత మానవీయతను పరిమళింప చేద్దాం
మనో ధైర్యం అనే ఆయుధంతో ఆత్మహత్యలను అరికడుదాం
మనం మనలాగా జీవించడం నేర్చుకుందాం
ఇతరులతో పోల్చుకుని బాధపడే సమయాన్ని
మన మీద పెట్టుబడి పెడితే జీవితంలో
ఏదో ఒకటి సాదిస్తాం అసంతృప్తితో గాకుండా
ఆనందంగా బతకగలం మనల్ని మనమే
ప్రేమించుకోవాలి మనకు మనమే
ఒక బ్రాండుగా ఎదగాలి సంతృప్తియే
జీవన సాఫల్యత అని గుర్తెరిగి జీవిద్దాం

నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ
ఎడ్యుకేషన్ ఫోరం
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి
కరీంనగర్

# ఈ నెల 6వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అర్జీలులో నమోదు చేసుకోవచ్చు.**

**సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ఈ నెల 06వ తేదీన (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో ద్వారా కూడా సమర్పించవచ్చున్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమరావతి చట్టబద్ధతపై వేడుకలు







**మంత్రి ఫరూక్ ముఖ్యఅతిథిగా కేక్ కట్ చేసి ఘనముగా వేడుకలు. అమరావతి ప్రపంచ స్థాయి ప్రజా రాజధానిగా చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది : మంత్రి ఫరూక్.**

**అమరావతి రాజధాని చట్ట బద్ధత పై హర్షం వ్యక్తం చేసిన చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం.**

**వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి, వారి జీవనోపాధి సంరక్షణకు సహకరిస్తాం: మంత్రి ఫరూక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి కి పార్లమెంటులో చట్టబద్ధత చేసిన సందర్భంగా నంద్యాల జిల్లా వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ కార్యాలయంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. మంత్రి ఫరూక్ కేక్ కట్ చేశారు. విధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం తరపున మంత్రి ఫరూక్ ను సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు మహబూబ్ బాషా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజా రాజధానిగా అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తెలుగు ప్రజలు గర్వించే స్థాయిలో కూటమి ప్రభుత్వం నిర్మిస్తుందని, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి వేగవంతంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నారని అన్నారు. నంద్యాల జిల్లా వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అనుకూలమైన ప్రదేశంలో అమరావతి మహా నగరాన్ని నిర్మించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూనుకోవడం ఆయన దార్శనికతకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అమరావతి రాజధానికి మద్దతు పలుకుతూ హర్షం వ్యక్తం చేస్తున్నదని తెలిపారు. జిల్లా వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహబూబ్ బాషా, కార్యదర్శి చిన్న మాతంగి ఉమా మహేష్ తదితరులు మాట్లాడుతూ అమరావతి రాజధానిగా చట్టబద్ధత కోసం సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీకి, కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యామంత్రి నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి ,వారి జీవనోపాధి సంరక్షణకు సహకరిస్తాం: మంత్రి ఫరూక్ ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం తరపున "కేంద్ర వీధి వ్యాపారస్తుల జీవనోపాధి సంరక్షణ చట్టం 2014" అనుగుణంగా వీధి వ్యాపారుల సంక్షేమానికి సహకరించాలని మంత్రి ఫరూక్ కు వినతిపత్రం సమర్పించారు. మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే కేంద్ర చట్టం అనుగుణంగా టౌన్ వెండింగ్ కమిటీని ఏర్పాటు చేసి వీధి వ్యాపారస్తుల జీవనోపాధి సంరక్షణ కోసం, వారి సంక్షేమం కోసం సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు మద్దినేని వెంకటరమణ, అజీజ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి చిన్న మాతంగి ఉమా మహేష్, కోశాధికారి అలీమ్, సంయుక్త కార్యదర్శి షేక్ ఖాజా హుస్సేన్, పిచ్చుక లోకేష్, అధిక సంఖ్యలో వీధి వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు





**ఘనంగా నివాళులర్పించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి, ఏఎస్పీ మంద జావలి అల్ఫోన్స్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





భారత మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఆదివారం నంద్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని విక్టోరియా రీడింగ్ రూమ్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, నంద్యాల ఏఎస్పీ మంద జావలి అల్ఫోన్స్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని . స్వాతంత్ర్య పోరాటంలోనూ, అనంతరం కేంద్ర మంత్రిగా ఆయన అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు . బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షకుడిగా ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని నిర్వహించడం సంతోషకరమని, ఆయన చూపిన బాటలో సామాజిక సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రతిభా ఘనపరిచిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు అలాగే బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా భారీ కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం అధికారులు, ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం







రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్. యువత బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలి. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానేత డా. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న విక్టోరియా రీడింగ్ రూమ్ వద్ద డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కలిసి ఆయన విగ్రహానికి పుష్పమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం. జావలి ఆల్ఫోన్స్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, మున్సిపల్ కమిషనర్ శేషన్న జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. పూర్వం సమాజంలో ఉన్న అసమానతలను గుర్తుచేసుకుంటూ, మానవ గౌరవాన్ని కాపాడేందుకు జరిగిన మార్పులు ఎంతో కీలకమని చెప్పారు. ఒకప్పుడు మనుషులే మలమూత్రాలను మోసే పరిస్థితులు ఉండేవని, అలాంటి దృశ్యాలు ఎంతో బాధ కలిగించేవని గుర్తు చేసుకున్నారు. అప్పటి పరిస్థితుల్లో సామాజిక మార్పులకు శ్రీకారం చుట్టిన నేతల్లో ఎన్టీ రామారావు ఒకరని మంత్రి కొనియాడారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన ఘనత ఆయనదేనని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ అంశాలపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో మాట్లాడుతూ, న్యాయ వ్యవస్థను గౌరవించాల్సిన బాధ్యత అందరిదేనని, అయితే బాధిత వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు కలిసి ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ప్రధానమంత్రి కావాల్సిన వ్యక్తి అని, కానీ కొన్ని పరిస్థితుల వల్ల ఆ అవకాశం కోల్పోయారని అభిప్రాయపడ్డారు.
రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసి, సుస్థిర వ్యవసాయం ద్వారా ఆర్థికాభివృద్ధిని పెంచాలని తెలిపారు. హరిత విప్లవానికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను గుర్తుచేశారు.
భారతరత్నకు డిమాండ్ బాబు జగ్జీవన్ రామ్ మరియు ఎన్టీ రామారావుకు భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని డిమాండ్ చేస్తూ, ఇందుకు సంబంధించిన ఉద్యమాన్ని కొనసాగిస్తామని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ జీవితం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అట్టడుగున ఉన్న వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో కార్మిక చట్టాల ప్రాముఖ్యతను వివరిస్తూ, చట్టాల సహాయంతో సాధారణ వ్యక్తి కూడా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, దీనికి బాబూజీ జీవితం గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం వివిధ లేబర్ యూనియన్లు సమస్యల పరిష్కారంలో ఐక్యతతో ముందుకు రావడానికి కార్మిక చట్టాలే పునాది అని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే వ్యవసాయం మరియు ఆర్థిక అభివృద్ధిపై దృష్టి సారిస్తూ, రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడం ద్వారా జీడీపీ వృద్ధి సాధ్యమవుతుందని, సుస్థిర



వ్యవసాయం దిశగా ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ అభివృద్ధికి బాబూజీ హయాంలో జరిగిన హరిత విప్లవం పునాది వేసిందని, ఆ అవగాహనను మరింతగా విస్తరించుకోవాలని సూచించారు. బాబు జగజ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుంటూ, 1971 ఇండో-పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన చూపిన నాయకత్వం దేశ చరిత్రలో చిరస్మరణీయమని, అలాగే రైల్వే శాఖా మంత్రిగా మరియు ఉప ప్రధానమంత్రిగా కూడా ఆయన విశిష్ట సేవలు అందించారని కలెక్టర్ కొనియాడారు. పుస్తక పఠనం, అనుభవజ్ఞులతో సంభాషణ మరియు పరిసరాల పట్ల అవగాహన ద్వారా ఆయన జ్ఞానాన్ని పెంపొందించుకుని అంచెలంచెలుగా ఎదిగారని తెలిపారు. సమాజంలోని ప్రతి వ్యక్తి దేశాభివృద్ధిలో భాగస్వామి కావాలన్నది ఆయన ఆకాంక్ష అని గుర్తుచేశారు. జీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న ఆటంకాలను అధిగమించే ధైర్యం మరియు పట్టుదల ఉంటే ఎవరికైనా ఉన్నత స్థాయికి చేరుకోవడం సాధ్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కొమ్ముపాలెం శ్రీనివాసులు, మేకల లింగస్వామి, ఏ. చిన్న వెంకట సుబ్బయ్య, దండు వీరయ్య, ఎన్. లక్ష్మన్న, బి. బెనర్జీ, ఎస్. జీవన్ రాజ్, చెన్నమ్మ, రవికాంత్, సి.ఎం. శ్రీనివాసులు, జి. బాలస్వామి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాలనాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, వెంకటేష్ నాయక్, మురళి, కర్మచారి సంఘ సభ్యులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# శ్రీ సుంకులమ్మ దేవాలయం హుండీ లెక్కింపు





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఈ సంవత్సరం నూతన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం: ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ. హుండీ ఆదాయం రెండు లక్షల ముప్పై ఆరు వేల అరవై రూపాయలు. నంద్యాల సుంకులమ్మ వీధిలో ఉన్న శ్రీ సుంకులా పరమేశ్వరీ దేవస్థానం హుండీ లెక్కింపు ఆదివారం నిర్వహించారు. దేవాలయం కమిటీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ హుండీ తెరిచి లెక్కింపు ప్రారంభించారు. హుండీ లెక్కింపు ముగిసిన తర్వాత చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి చిమ్మా నాగన్న మాట్లాడుతూ హుండీ ఆదాయం రెండు లక్షల ముప్పై ఆరు వేల అరవై రూపాయలు వచ్చిందని, దేవస్థానం బ్యాంకు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని చెప్పారు.దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఉగాది,కార్తీక మాసం,శివరాత్రి ప్రత్యేక పూజలు,శ్రీరామనవమి రోజు సీతారామ కళ్యాణం మరియు గ్రామోత్సవం నిర్వహించామన్నారు.భవిష్యత్తులో నంద్యాల పట్టణంలోని సుంకులమ్మ భక్తుల సహాయ సహకారాలతో నూతన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో కార్యదర్శి చిమ్మా నాగన్న,ఉపాధ్యక్షులు గోపిశెట్టి వెంకట ప్రసాద్,యంచర్ల నరసింహారావు,సంయుక్త కార్యదర్శి బైగ్గారి మురళి, కోశాధికారి బైగ్గారి చిన్న ప్రసాద్, కార్యవర్గ సభ్యులు బైగ్గారి నాగ మనోజ్, బైగ్గారి సురేష్,ఓజా ప్రసాద్,ఓజా హరి,ఎం.ప్రతాప్ పాల్గొన్నారు.

# పిఆర్ పల్లిలో వైభవంగా గంగమ్మ తల్లి జాతర: ముఖ్య అతిథిగా పాల్గొన్న కోట్ల రాఘవేంద్ర రెడ్డి

పల్లెవెలుగు -ప్యాపిలి

ప్యాపిలి మండల పరిధిలోని పిఆర్ పల్లి గ్రామంలో గంగమ్మ తల్లి జాతర మహోత్సవం ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి హాజరయ్యారు. గ్రామానికి విచ్చేసిన కోట్ల రాఘవేంద్ర రెడ్డి కు గ్రామ ప్రజలు, యువత ఘన స్వాగతం పలికారు. మంగళవాయిద్యాలు, బాణాసంచా మధ్య ఆయనను ఆలయ ప్రాంగణానికి తీసుకువెళ్లారు. గ్రామ పెద్దలు ఆయనను సంప్రదాయ పద్ధతుల్లో శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ..“గ్రామ దేవతల జాతరలు కేవలం వినోదం కోసం మాత్రమే కాదని, అవి గ్రామ ప్రజలందరినీ ఒకతాటిపైకి తెచ్చే ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. భక్తి భావంతో జరుపుకునే ఇటువంటి కార్యక్రమాలు గ్రామంలో సుఖసంతోషాలను నింపుతాయని కాంక్షించారు.“భక్తుల కోలాహలం జాతర సందర్భంగా పిఆర్ పల్లి గ్రామం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులు మొక్కులు తీర్చుకుంటూ,



అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల రమేష్ రెడ్డి, అర్జున్ రెడ్డి, లక్ష్మీనారాయణ,సుదర్శన్, కొంగనపల్లి మధు, నాగేంద్ర, కుమ్మరి సుధాకర్,బట్ట సత్యం,ఆదిరెడ్డి సుంకన్న పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు: నివాళు లర్పించిన కోట్ల రాఘవేంద్ర రెడ్డి

పల్లె వెలుగు -డోన్





డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని, ‘బాబుజీ‘గా ప్రసిద్ధి చెందిన స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోట్ల రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. భారత రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు వివిధ శాఖల మంత్రిగా పనిచేసి, దేశ గమనాన్ని మార్చిన గొప్ప దార్శనికుడని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు బాబుజీ సేవలను స్మరిస్తూ క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం. కోట్ల రాఘవేంద్ర రెడ్డి స్వయంగా పాల్గొని నివాళులర్పించడం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో బత్తుల రమేష్ రెడ్డి,అర్జున్ రెడ్డి,సీమ సుధాకర్ రెడ్డి,కుమ్మరి సుధాకర్,రాఘవేంద్ర గౌడ్,ఆర్ఈ నాగరాజు ఇతరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారుల పనితీరు మెరుగుపడాలి : కలెక్టర్ రిజ్వాన్ బాషా

జోగులాంబ గద్వాల : పల్లె వెలుగు ఏప్రిల్ 5




జిల్లాలో వైద్యాధికారుల పనితీరు మెరుగు పడాలని, వైద్య సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు తప్పనిసరి చేయాలని సూచించారు. శనివారం ఐడీఓసీ సమావేశపు మందిరంలో నిర్వహించిన వైద్య, ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఇటీవల జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు వివిధ సమస్యలను గుర్తించానన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పాత ఫైల్స్ క్లియరెన్స్, పనికిరాని ఫర్నిచర్ తొలగించాలని ఆదేశించినప్పటికీ చాలాచోట్ల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సంబంధిత మెడికల్ అధికారులు బాధ్యతాయుతంగా లేకుంటే కిందిస్థాయి సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారన్నారు. లీవ్ లెటర్ రాయకుండా విధులకు గైర్హాజరైతే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ రిజిస్టర్ల నిర్వహణ, వ్యాక్సినేషన్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి

విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.





**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోనిలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 119వ జయతి వేడుకను ఘనంగా నిర్వహించుకున్న ఆదోని ఎమ్మార్పీఎస్ నాయకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత అభినవ అంబేద్కర్ మంద కృష్ణ మాది ఆదేశాల మేరకు ఈరోజు 5-4-2026 తిమ్మారెడ్డి బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అరులయ్య వీధి లో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎం ఎస్ పి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి బండారి హనుమంతు మాదిగ ఎం ఎస్ పి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ బాలన్న మాదిగ ఎంఎస్పి జిల్లా కార్యదర్శి పిఎస్ వీరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గం ఇంచార్జ్ బండారి గిడ్డయ్య మాదిగ పూలమాలలు వేసి వారు మాట్లాడుతూ స్వాతంత్ర కోసం పోరాటం చేసిన పోరాటయోధుడు, సామాజిక న్యాయం కోసం సమసమాజ నిర్మాణం కోసం నిరంతరం శ్రమించి అతిచిన్న వయసులో 50 సంవత్సరాలు ప్రజా ప్రతినిధిగా మూడు దశాబ్దాలకు పైగా నిరంతరాయంగా కేంద్ర మంత్రి పదవులను సమర్థవంతంగా నిర్వహించి భారతదేశపు ఉపప్రధానిగా పనిచేసిన డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 119వ జన్మదిన సందర్భంగా దేశ నీకి చేసిన సేవలను స్మరించుకొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు మాదాస్ జగన్ ఎమ్మార్పీఎస్ టౌన్ కన్వీనర్ వన్నెల మణికంఠ ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ జి దత్తు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కాంతారావు ఎంఎస్పి పట్టణ నాయకులు ఎం శాంతరాజ్ మాదాస్ తిప్పన్న శివ నకుల రాజ్ నారాయణ మాదాస్ వీరాంజనేయులు విజయ్ రాజు మోహన్ ఎల్లప్ప శరణప్ప నాగరాజు వీరేష్ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# అనగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

బాబు జగ్జీవన్ రామ్ 19వ జయంతి వేడుకలు.

బీ.సీ. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు





**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని డివిజన్ బీ.సీ. ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం అయినది. ముందుగా ఆదోని తిమ్మారెడ్డి బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడమైనది. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భారతదేశంలో వలసవాదానికి, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్రోద్యమ పోరాటంతో కుల నిర్మాణ, సామాజిక సంస్కరణ ఉద్యమాలలో కీలకంగా పనిచేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ స్వరాజ్య ఉద్యమం తో పాటు తదనంతరం జరిగిన దేశ పునర్నిర్మాణంతో ముడిపడిన ఆయన జీవితం రాజకీయ సామాజిక చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉన్నది. ఈయన 1908 ఏప్రిల్ 5వ తేదీన జగ్జీవన్ రామ్ బీహార్ లోని షాబాద్ జిల్లాలోని చిన్న గ్రామమైన చంద్వా లో సంతదేవి, శోభిరామ్ దంపతులకు జన్మించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్ దేవిశెట్టి ప్రకాష్, కత్తి హనుమంతరావు, ఆదోని తాలూకా అధ్యక్షులు మరియాని చెన్న బసప్ప, ఉపాధ్యక్షులు మాలేకర్ శ్రీనివాసులు, తాలూకా సలహాదారులు, వీరభద్ర, బి.రాముడు, జాయింట్ సెక్రెటరీ,బెస్త ప్రకాష్, రామకృష్ణ, కత్తి ప్రసాద్, రామకృష్ణ, సరోదే హరీష్, తోంపేతాయప్ప, బి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**మహానంది, పల్లె వెలుగు**



గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం అని గాజులపల్లె వైయస్సార్సీపి నేత, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కొండా మధుసూదన్ రెడ్డి అన్నారు. మహానంది మండలం గాజుపల్లె గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల పదవీ కాలం ముగిసింది. ఆదివారం సచివాలయం 1 వద్ద సర్పంచ్ చంటి, వార్డు సభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమొంటోలు అందజేశారు. అనంతరం వైసిపి నేత కొండా మధుసూదన్ రెడ్డిని సర్పంచ్, వార్డు మెంబర్లు సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధి కొరకు అందరమూ కలిసికట్టుగా పని చేశారని కొనియాడారు.

# విద్య, సేవా రంగాల్లో అంజద్ భాష సేవలు చిరస్మరణీయం - రాష్ట్ర మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

విద్యారంగం మరియు సేవా కార్యక్రమాల్లో అంజద్ భాష అందించిన సేవలు ఎంతో అభినందనీయమని, అవి చిరస్మరణీయంగా నిలిచిపోతాయని రాష్ట్ర మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ పేర్కొన్నారు. ఉర్దూ ఉపాధ్యాయునిగా సుదీర్ఘ కాలం సేవలు అందించి పదవీ విరమణ చేసిన అంజద్ భాష సిద్ధికిని నంద్యాల జిల్లా ఇమాముల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దస్థానిక కుబ్రా మసీదులో ఏర్పాటు చేసిన ఈ సన్మాన సభకు మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై, అంజద్ భాషను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు నంద్యాల జిల్లాలోని ఇమాముల సంక్షేమానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇమాముల సంఘం సభ్యులకు టిట్కో గృహాలను మంజూరు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. పదవీ విరమణ అనంతరం కూడా అంజద్ భాష తన సేవా కార్యక్రమాలను మరింత విస్తరింపజేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్, అంజుమన్ సంస్థ అధ్యక్షులు ఎన్.ఎమ్.డి. కుదుసు, నంద్యాల ఐ.ఎమ్.ఏ (ఐఎంఏ) కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ, టూ టౌన్ సీఐ అస్రార్ భాష మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఖలీల్ బార అసోసియేషన్ అధ్యక్షులు హుస్సేన్ భాష నంద్యాల జమాతే ఇస్లాం అధ్యక్షులు అబ్దుల్ సమ్మద్ ఆన్సర్ జ్యువెలర్స్ అధినేత ఆన్సర్



మరియు నంద్యాల జిల్లా ఇమాముల సంఘం నాయకులు మౌలానా మహబూబ్ బాషా హాఫిజ్ అబ్దుల్ సలాం హాఫిజ్ అబ్దుల్ రెహమాన్ హాఫిజ్ రజాక్ హాఫిజ్ అమీర్ ఖాజా తదితరులు పాల్గొన్నారు. వక్తలు అందరూ అంజద్ భాష విద్య మరియు వైద్య సేవా రంగాలలో చేసిన కృషిని కొనియాడారు.

# దేశానికి గొప్ప సేవ చేసిన మహానుభావుడు





19వ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

సమానత్వం సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం.

చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మీనాక్షి నాయుడు.

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని పట్టణంలో ఆదోని నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు మరియు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలహారం వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడుతూఈరోజు భారత దేశానికి గొప్ప సేవలు చేసిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించడం మనందరికీ గర్వకారణం. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అపారమైనవి. ఆయన జీవితం మనకు స్ఫూర్తిదాయకం.బాబు జగ్జీవన్ రామ్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడారు. ఆయన చూపిన మార్గంలోనే మనమూ నడవాలి. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేయాలి. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటుంది. పేదల, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుంది. ఈ సందర్భంగా ఆయన ఆశయాలను మన జీవితాల్లో ఆచరణలో పెట్టాలని మనందరం సంకల్పించాలి. బాబు జగ్జీవన్ రావు ఆశయాలు చిరస్థాయిగా నిలవాలని కోరుకుంటూ, ఆయనకు మరొక్కసారి ఘన నివాళులు అర్పిస్తున్నాను.ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్లస్టర్, యూనిట్ సభ్యులు, బూత్ కన్వీనర్లు, పాల్గొన్నారు.

# ఈత పోటీలలో వడ్డు మధుకు తృతీయ స్థానం







**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 5:**

ఈత పోటీలలో వడ్డు మధుసూదన్ రెడ్డికి తృతీయ స్థానం లభించింది. ఉభయ సంయుక్త రాష్ట్రాలు కలిసి జగ్గయ్యపేట మున్సిపాలిటీ ఆదివారం ఈత పోటీలను నిర్వహించింది. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు వడ్డు మధుసూదన్ రెడ్డి 50 పదుల వయసులోనూ ఈతపై ఉత్సాహం కొద్దీ తొలిసారిగా ఈ పోటీలలో పాల్గొన్నారు. మొత్తం నాలుగు రకాల స్విమ్మింగ్ ఈవెంట్లు జరిగాయి. అందులో 50 మీటర్ల ఈత పోటీలలో ఒక నిమిషం 11 సెకండ్లలో వడ్డు మధుకు తృతీయ స్థానం వచ్చింది. 25 మీటర్ల బెస్ట్ స్టాక్ లో కూడా తృతీయ స్థానం వచ్చింది. నాలుగు రకాల ఈవెంట్లలో 50 మీటర్ల ఈత పోటీలలో మధు తృతీయ స్థానాన్ని సంపాదించారు. ఏపీ అండ్ టి జి,డి ఎస్ఏ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ జగ్గయ్యపేట మున్సిపాలిటీ ఈవెంట్లను నిర్వహించింది. తృతీయ స్థానం సంపాదించిన వడ్డు మధు సర్టిఫికెట్లను మెడల్ ను అందుకున్నారు. ఈత కొట్టడం వల్ల లాభాలెన్నో! ఈత కొట్టడం వల్ల శారీరకంగా మానసికంగా ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. ఇది కీళ్లపై ఒత్తిడి లేకుండా చేసే ఉత్తమ కార్డియో వ్యాయామం. ఈత వల్ల గుండె ఆరోగ్యాన్ని బలపరుస్తుంది. కండరాల బలాన్ని పెంచుతుంది. ఒత్తిడి తగ్గించి మానసిక ప్రశాంతతను ఇస్తుంది. ఈత కొట్టే సమయంలో శరీరంలో దాదాపు అన్ని కండరాలు పనిచేస్తాయి. శరీరాన్ని దృఢత్వం గా ఉంచడంలో సహాయపడుతుంది. హృదయ నాళ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. శ్వాస సామర్థ్యాన్ని పెంచుతుంది. శరీరాన్ని నీటిలో తేలికగా ఉంచటం వల్ల కీళ్ళపై ఒత్తిడి పడకుండా ఉంటుంది. కీళ్ల నొప్పులు ఆర్థరైటిస్ ఉన్నవారికి ఈత మంచి వ్యాయామం. నిరంతరం ఈత కొట్టడం వల్ల క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. మధుమేహం గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఈత ఎంతో సహాయపడుతుంది. ప్రతిరోజు కొంత సమయం ఈత కొట్టడం వల్ల చురుకుగా ఆరోగ్యంగా ఉంటామని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# మహానంది మండలంలో భారత్ గ్యాస్ కష్టాలు







**బుక్ చేసినా రోజుల తరబడి అందని గ్యాస్..**

**బుక్ కాకపోయినా బుక్ చేసినట్లు మెసేజ్లు.**

**అవస్థలు పడుతున్న వినియోగదారులు**

**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలంలో భారత్ గ్యాస్ కష్టాలతో ప్రజలు విలవిలలాడుతున్నారు. మండలంలోని తిమ్మాపురం, రుద్రవరం మండలంలోని రుద్రవరం నుంచి ఈ గ్యాస్ సిలిండర్ల సరఫరా ఉంది. మహానంది మండలంలో దాదాపు 5వేల వరకు గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు తెలుస్తోంది. సరిగ్గా సరఫరా లేకపోవడంతో ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణాతీతంగా ఉందని ప్రజలు తెలుపుతున్నారు. గ్యాస్ బుక్ చేసిన బుక్ చేసుకున్నట్టు మెసేజ్లు వస్తున్నాయని ప్రజలు ఆవేద వ్యక్తం చేస్తున్నారు.అవసరాలకు సరిపడా సరఫరా చేయకపోవడంతో గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.మండలంలో వంట గ్యాస్ కోసం గ్యాస్ ఏజెన్సీల ఎదుట తెల్లవారు జాము నుంచే ప్రజలు భారీగా పడిగాపులు కాస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్యాస్ కోసం ఆన్ లైన్ చేసుకునేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా క్యూలైన్లో నిలబడుతున్నారు. ఇళ్లలో వంట చేసుకునేందుకే గ్యాస్ లేదు మొర్రో అంటే ఇక హోటళ్లు, రెస్టారెంట్ ల పరిస్థితి మరింత దారుణంగా తయారయింది. ఇదే అదునుగా భావించిన కొంతమంది డీలర్లు గ్యాస్ ను పక్కదారి పట్టిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అవసరాన్ని ఆసరాగా చేసుకుని సామాన్యుడి నడ్డి విరుస్తున్నారు. దీంతో సామాన్యుడికి వంటగ్యాస్ కష్టాలు తప్పడం లేదు. ఆఖరికి కట్టెల పొయ్యిపై వంటలు చేసుకునే దుస్థితి ఏర్పడింది. ఒకవేళ గ్యాస్ బుక్ చేసుకున్న సరే అది ఎప్పటికీ వస్తుందో అర్థం కాని పరిస్థితులలో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. ఒకపక్క అసలు గ్యాస్ కొరత లేదని అధికారులు చెబుతున్నా.. సామాన్యుడికి గ్యాస్ మాత్రం అందని ద్రాక్షగా తయారైంది. డీలర్లకు వంట గ్యాస్ ఒక వరంలా తయారయ్యింది. అవసరం కోసం సామాన్యుడు ఏదైనా చేస్తాడనే ధీమాతో కొందరు డీలర్లు ఒకరికే అధిక బుక్ లకు గ్యాస్ బండలు విక్రయించడంతో, కొంతమంది బ్లాక్ లో అధిక ధరలకు విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఇటు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతో డీలర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది.గ్యాస్ దొరుకుతుందో లేదోనని వినియోగదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బుక్ చేసుకోవడానికి ప్రయత్నించినా సెల్కు ఓటీపీలు రావడంలేదు. ఓటీపీ వస్తే గ్యాస్ వచ్చినంతగా ఫీలవుతున్నారు. ఓటీపీలు వచ్చిన తర్వాత కూడా గ్యాస్ కోసం వినియోగదారులు ఉదయం నుంచీ బారులుతీరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి గ్యాస్ ఏజెన్సీలపై తనిఖీలు నిర్వహించాలని. సామాన్యులకు గ్యాస్ అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. గ్యాస్ కొరతతో పేదలకు కష్టాలు:సీపీఎం మహానంది మండలం గాజులపల్లెలో గ్యాస్ కొరతతో పేదలు కష్టాలు పడుతున్నారని సీపీఎం మండల నాయకులు కోటకొండ భాష, మద్దిలేటి, రమణలు పేర్కొన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ.. గ్యాస్ బుక్ చేసిన కొంతమందికి ఓటీపీలు వస్తున్నాయని,కొంతమందికి రాకపోడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గ్యాస్ ఏజెన్సీ, డెలివరీ చేసే వ్యక్తులకు చరవాణిలలో సంప్రదిస్తే ఫోన్లో స్విచ్ ఆఫ్ చేయడం ఎత్తటం లేదు అన్నారు.ప్రస్తుతం గ్యాస్ బుక్ చేసిన దొరకటం లేదని ఆరోపించారు. గ్యాస్ డెలివరీ చేసే వాహనాలు నెల రోజుల నుంచి రావడంలేదని, దీంతో ప్రత్యమ్నాయల కోసం బ్లాక్లో ఏకంగా ఒక్క సిలిండర్ ను రూ.2, 200 నుండి రూ.2,500లకు అధిక రేట్లకు కొనాల్సి వస్తుందన్నారు. ఒకప్పుడు పేదలు సులభంగా వాడుకోగలిగిన గ్యాస్ ఇప్పుడు భారంగా మారిందని,అధికారులు స్పందించాలని కోరారు.

# మొక్కలు నాటారు -కంచె మరిచారు

**పాలకుల నిర్లక్ష్యంతో పశువుల పాలవుతున్న పచ్చదనం**

**కర్నూలు నగరపాలక సంస్థ అధికారుల తీరుపై మండిపడ్డ కెవిపిఎస్**

**నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ఎం.సి.ఆనంద్ విమర్శ**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరపాలక సంస్థ అధికారులు చేపడుతున్న పనులు 'యథా రాజా.. తథా ప్రజా' అన్నట్లుగా ఉన్నాయని, ప్రణాళిక లేని పనుల వల్ల ప్రజాధనం వృధా అవుతోందని కెవిపిఎస్ నగర సహాయ కార్యదర్శి ఎం.సి.ఆనంద్ ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన కర్నూలు నగరం 32వ వార్డు పరిధిలోని ముజాఫర్ నగర్ ప్రాంతంలో పర్యటించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఆహారంగా మారిన మొక్కలు: గత వారం ముజాఫర్ నగర్లో పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా అధికారులు ఎంతో హడావిడిగా మొక్కలు నాటారని ఆనంద్ తెలిపారు. అయితే, మొక్కలు నాటడంలో చూపిన ఉత్సాహం వాటి రక్షణలో చూపలేదని విమర్శించారు. కనీసం కంచె (ట్రీ గార్డులు) ఏర్పాటు చేయకపోవడంతో ఆ మొక్కలన్నీ జంతువులకు ఆహారంగా మారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల పచ్చదనం లక్ష్యం నీరుగారిపోతోందని అన్నారు.ట్రాఫిక్ సమస్యపై నిర్లక్ష్యం: కల్లూరు చెన్నమ్మ సర్కిల్ వద్ద రోడ్డు వెడల్పు పనుల తీరును ఆయన తప్పుబట్టారు. లక్షలాది రూపాయల నిధులతో కేవలం ఒకవైపు మాత్రమే రోడ్డు వెడల్పు చేసి వదిలేశారని, దీనివల్ల ట్రాఫిక్ సమస్య ఏమాత్రం తీరలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ వెడల్పు చేసిన ప్రాంతం కాస్తా దుకాణాల వాహనాల పార్కింగ్కు నిలయంగా మారిందని, దీనివల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని ఎద్దేవా చేశారు. కెవిపిఎస్ డిమాండ్: తక్షణమే చెన్నమ్మ సర్కిల్ ప్రాంతంలో రెండో వైపు కూడా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలి. నాటిన మొక్కలకు కంచె ఏర్పాటు చేసి సంరక్షించాలి. "ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అధికారులు ఇలాగే వ్యవహరిస్తే సహించేది లేదు. తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకపోతే వార్డు ప్రజలను చైతన్యం చేసి, నగరపాలక సంస్థ కార్యాలయం ముందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం" అని ఎం.సి.ఆనంద్ హెచ్చరించారు.

# క్రైస్తవులకు పవిత్రమైన రోజు ఈస్టర్





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 5:**

క్రైస్తవ సోదరులకు అతి పవిత్రమైన రోజు ఈస్టర్. చెడు మరియు మరణం పై సాధించిన విజయం. ఆశా జీవనం పునరుద్ధరణను సూచిస్తుంది. ఏసుక్రీస్తు శిలువ వేయబడిన మూడవ రోజున మరణాన్ని జయించి పునరుత్తానుడైన సంఘటనను స్మరించుకుంటూ క్రైస్తవులు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ. సాధారణంగా 40 రోజుల ఉపవాసం కాలం తర్వాత మార్చి 22 నుండి ఏప్రిల్ 25 మధ్య వచ్చే ఆదివారం నాడు ఈస్టర్ పండుగను జరుపుకుంటారు. మరణాన్ని జయించి తిరిగి సజీవుడైన దేవుడు యేసు క్రీస్తు అంటూ బండి ఆత్మకూరు మండలంలోని పార్లపల్లి,ఏ కోడూరు, కడమల కాలువ, నారాయణపురం తదితర గ్రామాలలో ఈస్టర్ పండుగను జరుపుకున్నారు. చర్చిలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్నపల్లెలో జరిగిన ఈస్టర్ పండుగ సందర్భంగా చర్చిలో జరిగిన ప్రార్థన సమావేశంలో పాస్టర్ రేవరేండు డేవిడ్ లాంబర్డ్ ప్రసంగిస్తూ గుడ్ ఫ్రైడే రోజు సిలువపై ప్రాణాలు విడిచిన ఏసుక్రీస్తు మూడవ రోజున సమాధి నుంచి లేచి భక్తులకు దర్శనమిస్తాడని అన్నారు. ఏసుక్రీస్తు సమాధిలోనించి వచ్చిన సందర్భంలో ఈస్టర్ పండుగను నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్రైస్తవ సోదరులు తమ బంధువులకు, ఆత్మీయులకు సంబంధించిన సమాధుల వద్ద వేకువజామున స్మరించుకున్నారు. రంగులను చల్లుకొని తమ ఆనందాన్ని చాటుకున్నారు.

# మంత్రి సవితమ్మను కలిసిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ పార్వతమ్మ

**రాష్ట్ర గెస్ట్ హౌస్లో మర్యాదపూర్వక భేటీ**

**విశ్వబ్రాహ్మణుల సంక్షేమంపై చర్చ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్కు విచ్చేసిన మంత్రికి పార్వతమ్మ ఘన స్వాగతం పలికారు. సంక్షేమ పథకాలపై చర్చ: ఈ భేటీలో భాగంగా రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై వారు చర్చించారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చైర్పర్సన్ ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన విశ్వబ్రాహ్మణులకు అండగా నిలవడంలో మంత్రి సవితమ్మ చూపిస్తున్న చొరవ పట్ల పార్వతమ్మ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి స్పందన: మంత్రి సవితమ్మ మాట్లాడుతూ.. బీసీ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి, వారి వృత్తి నైపుణ్యాల అభివృద్ధికి తమ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల కనీస వేతనం పెంచాలి

**ఆదోని సిఐటియు నాయకులు డిమాండ్.**

**ఆదోని (పల్లె వెలుగు):**





ఈరోజు ఆదోని సిఐటియు కార్యాలయం లో వీ ఆర్ ఏల సమావేశం ఏ రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు జిల్లా ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు మాట్లాడుతూ, సి ఐ టి యు రాష్ట్ర మహాసభలు ఈనెల 17 18 19 నంద్యాలలో జరుగుతున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సేవకులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యలను పరిష్కరిస్తామని గతంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. గ్రామ సేవకులు ప్రధాన సమస్యలైన కనీస వేతనాలు నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని. అర్హత గల వీ ఆర్ ఏలకు ప్రమోషన్లు కల్పించాలని. వీఆర్ఏలకు అదనపు డ్యూటీలను వెయ్యరాదని. తక్షణమే పేస్కెలను అమలు చేయాలని. కావున మా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఆర్ఏ నాయకులు వి ఆర్ ఎ మండల అధ్యక్షులు ఆలూరు అశోక్, హాలహర్వి బసవరాజు, చిప్పిగిరి చంద్ర పెద్దకడుబురు హైమావతి, కౌతాళం రంగన్న హోలుగుంద మల్లయ్య పాల్గొన్నారు.

# బంగారు ఉంగరం అప్పగింత

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది పుణ్యక్షేత్రానికి దైవదర్శనార్థం బెస్తవారిపేటకు చెందిన నాగరాజు మహానందికి వచ్చారు.ఆదివారం కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించేందుకు వెళ్లారు.బయటికి వచ్చిన భక్తుడు తన వేలికి ఉన్న మూడు గ్రాముల బంగారు ఉంగరం కనిపించక పోవడంతో హోంగార్డు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన పారిశుద్ధ్య సిబ్బంది మేకల మూగన్న ద్వారా వెతికించి ఆలయ సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

## ఈస్టర్ పండుగ సందర్భంగా కడమల కాల్వ గ్రామస్తులకు 5000/- విరాళం

పెద్ద దేవళాపురం గ్రామం నందు గల ఏకశిలా అభయాంజనేయ స్వామి దేవాలయం నందు అన్నదానానికి 5000/- విరాళం.





**పల్లె వెలుగు బండి ఆత్మకూరు.**

బండి ఆత్మకూరు మండలం నందుగల కడమల కాల్వ గ్రామస్తులకు ఈస్టర్ పండగ సందర్భంగా 5000/-విరాళం అలాగే పెద్ద దేవళాపురం ఏకశిల అభయాంజనేయ స్వామి దేవాలయం నందు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ ఇంఛార్జి తాటికొండ బుగ్గరాముడు తెలిపారు.ఈ సందర్భంగా బుగ్గరాముడు మాట్లాడుతూ ఈస్టర్ పండగ సందర్భంగా కడమల కాల్వ గ్రామస్తులకు అలాగే పెద్ద దేవాళాపురం ఏకశిల అభయాంజనేయ స్వామి దేవాలయం నందు అన్నదానానికి విరాళం అందజేయడం ఎంతో సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కడమల కాల్వ గ్రామస్తులు,అభయాంజనేయ స్వామి కమిటీ సభ్యులు ఎద్దుల సుబ్బరాయుడు,పబ్బతి రాజేష్,పబ్బతి మోహన్,కొప్పుల భాస్కర్,పబ్బతి రంగస్వామి, వెంకటయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో తిరుపతి డిఎస్పీ పూజలు

ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**పల్లె వెలుగు మణ్యం.**

ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసి యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము నందు తిరుపతి పోలీస్ ప్రైమరీ ట్రైనర్ (పిటిసి) డిఎస్పి రాజగోపాల్ రెడ్డి సతీ సమేతంగా ఆదివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, వీరయ్య స్వామి ఆలయ మర్యాదలతో స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు శేష వస్త్రములు, శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రసాదం అందజేశారు. ఆలయ అభివృద్ధికి, అన్నదానమునకు 45 వేలు విరాళం. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానమునకు అభివృద్ధి నిమిత్తం భక్తులు నలభై ఐదు వేలు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆదివారం తెలిపారు. గోస్పాడు మండలం యాళ్ళూరు కు చెందిన మణిదీప్ రెడ్డి 25,000-/, కానాల పల్లె గ్రామానికి చెందిన భూపతి నాగశేషు లలిత సరస్వతి 10,516-/లు, కోవెలకుంట్ల పట్టణమునకు చెందిన దొంతి రెడ్డి శంకర్ రెడ్డి ఉమాదేవి 10,116-/లు విరాళంగా సమర్పించారు, వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహానందిలో బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పూజలు

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ పూజలు చేశారు. ఆదివారం ఆయనను ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవాళ్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు రవిశంకర అవధాని, హనుమంతరాయ శర్మలు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గెత్సేమనే చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు ముఖ్య అతిథిగా పాల్గొన్న కోట్ల రాఘవేంద్ర రెడ్డి






**పల్లె వెలుగు -డోన్**

లోక రక్షకుడైన యేసు క్రీస్తు పునరుత్థాన దినాన్ని పురస్కరించుకొని ఆదివారం డోన్ పట్టణంలోని గెత్సేమనే చర్చిలో ఈస్టర్ పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమానికి యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చర్చి వద్దకు చేరుకున్న రాఘవేంద్ర రెడ్డి కు చర్చి పాస్టర్లు, సంఘ పెద్దలు స్థానిక క్రైస్తవ సోదరులు పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చర్చి ప్రతినిధులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, దైవాశీస్సులు అందజేశారు.ప్రార్థనా అనంతరం కోట్ల రాఘవేంద్ర రెడ్డి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. యేసు క్రీస్తు పునరుత్థాన దినోత్సవం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, ఆరోగ్యం మరియు అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈస్టర్ పర్వదినం కేవలం పండుగ మాత్రమే కాదు అది ప్రేమ, సేవ త్యాగానికి ప్రతీక అని కొనియాడారు. సమాజంలో సద్బుద్ధి, సౌభ్రాతృత్వం పరస్పర సహకారం పెరగడానికి ఈ రోజు మనందరికీ గొప్ప స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలోనూ శాంతి, ఆనందం నిండాలని తాను ప్రభువును ప్రార్థిస్తున్నట్లు తెలియజేస్తూ క్రైస్తవ సోదరులందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీమ సుధాకర్ రెడ్డి,బత్తుల రమేష్ రెడ్డి,సుదర్శన్,సతీష్, చర్చి నిర్వాహకులు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శిల్పా కుటుంబం పేద ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలపై విమర్శలు చేస్తే సహించేది లేదు వైసీపీ

చేతనైతే నష్యం సహకార్ పేరుతో మీరు కూడా ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయండి..

నెలకు 83 రూపాయిల కే రెండు ఎకరాల స్థలం టిడిపి కార్యాలయానికి కేటాయింపుపై

నంద్యాలలో భారీ విమర్శలు ఎదుర్కొంటున్న తెలుగుదేశం..

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల నూనెపల్లె మార్కెట్ యార్డులో టీడీపీ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించడంపై రాజకీయ దుమారం రేగుతోంది. రైతుల కోసం కేటాయించిన భూమిని నామమాత్రపు ధరకే లీజుకు తీసుకోవడంపై వైసీపీ నేతలు మండిపడుతున్నారు. శిల్పా కుటుంబంపై టీడీపీ నాయకులు చేస్తున్న వ్యక్తిగత విమర్శలను తీవ్రంగా ఖండిస్తూ, అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. నంద్యాల వైసీపీ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ విభాగం కార్యకార్యదర్శి రత్నబాబు చౌదరి, వైసీపీ నేతలు జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతరాజ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, , నంద్యాల జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివయ్య,జిల్లా కార్యదర్శి దేవనగర్ బాష,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు టీడీపీ తీరుపై నిప్పులు చెరిగారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి వ్యక్తిత్వాన్ని, శిల్పా సేవా కార్యక్రమాలను విమర్శిస్తే, కించపరిస్తే సహించేది లేదని, మార్కెట్ యార్డు చైర్మన్ కు శిల్పా కుటుంబాన్ని విమర్శించే స్థాయి లేదని హెచ్చరించారు. శిల్పా సహకార్ ద్వారా నిత్యావసరాలపై 10% డిస్కౌంట్ ఇస్తుంటే, దానిపై విమర్శలు చేయడం సిగ్గుచేటని.. అంతకంటే ఎక్కువ డిస్కౌంట్ ఇచ్చే దమ్ము టీడీపీ నేతలకు ఉందా అని ప్రశ్నించారు. నూనెపల్లె మార్కెట్ యార్డులో 2 ఎకరాల స్థలాన్ని, కేవలం ఏడాదికి 2 వేల రూపాయలకే 33 ఏళ్ల పాటు టీడీపీ కార్యాలయానికి లీజుకు ఇవ్వడం రైతులను వంచించడమేనని, ఇది భూదోపిడని వైసీపీ నేతలు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా రైతు భరోసా, పంట గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలమైందని, ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. నందమూరి నగర్ బ్రిడ్జి, ఉర్దూ కాలేజీ పనులను పూర్తి చేయలేకపోయారని, బొగ్గులైన్ వాసులకు గత ఎన్నికల్లో ఫేక్ పట్టాలిచ్చి మోసం చేశారని విమర్శించారు. "రైతుల భూములను పార్టీ ఆఫీసుల కోసం కేటాయించుకోవడం దారుణమని. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి చేసిన అభివృద్ధిపై మేము ఎక్కడైనా చర్చకు సిద్ధంఅని సవాల్ విసిరారు. శిల్పా మహిళా బ్యాంకు ద్వారా వేల మందికి లబ్ధి చేకూరుతుంటే, ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని. దమ్ముంటే వచ్చే రుణాల పంపిణీకి మీరే ముఖ్య అతిథులుగా వచ్చి వాస్తవాలు తెలుసుకోండన్నారు."కేవలం దోచుకోవడమే లక్ష్యంగా కూటమి నాయకులు పనిచేస్తున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని వైసీపీ నేతలు హెచ్చరించారు.

## పునరుత్థానుడైన క్రీస్తు.. భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు





ప్రేమకు ప్రతిరూపం యేసుక్రీస్తు: విశ్రాంత ఉపాధ్యాయురాలు ఆర్. ఎలిజబెత్ భాస్కర్

వేకువజామునే చర్చీలకు పోటెత్తిన క్రైస్తవులు

సూర్యోదయ ఆరాధనలతో మిన్నంటిన ఆధ్యాత్మిక సందడి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

లోకరక్షకుడు యేసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేచిన 'ఈస్టర్' పండుగను కర్నూలు నగరంలో ఆదివారం క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుపుకున్నారు. క్రీస్తు పునరుత్థానానికి సాక్ష్యంగా నగరంలోని ప్రార్థనా మందిరాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి. మానవాళి విముక్తికే సిలువ త్యాగం: స్థానిక ఆర్.ఎస్. కూడలిలోని యెహోవా షమ్మా చర్చిలో జరిగిన వేడుకల్లో విశ్రాంత ఉపాధ్యాయురాలు ఆర్. ఎలిజబెత్ భాస్కర్ పాల్గొని ప్రసంగించారు. యేసుక్రీస్తు ప్రేమకు ప్రతిరూపమని, ఆయన చేసిన సిలువ త్యాగం మానవాళి విముక్తి కోసమేనని పేర్కొన్నారు. మరణాన్ని గెలిచి తిరిగి లేచిన విధానం మానవులను పరలోక రాజ్యానికి వారసులను చేయడానికి మార్గం చూపిందని ఆమె వివరించారు. నగరవ్యాప్తంగా ఆధ్యాత్మిక చైతన్యం: సూర్యోదయ ఆరాధనల కోసం క్రైస్తవ సోదరులు తెల్లవారుజామున 4 గంటలకే చర్చీలకు చేరుకోవడంతో నగర వీధులు కిక్కిరిసిపోయాయి. పలు చర్చిల్లో జరిగిన వేడుకల వివరాలు: కోల్స్ సెంటీనియల్ చర్చి: పాస్టర్లు జీవన్ రావు, అనిల్ శామ్యూల్ ప్రత్యేక సందేశాన్ని అందించారు. స్టాంటన్ చర్చి: పాస్టర్లు గంటా సాగర్, విక్టర్ ఇమ్మాన్యుయేల్ క్రీస్తు పునరుత్థాన విశిష్టతను వివరించారు. సి-క్యాంప్ ప్రార్థనా మందిరం: పాస్టర్ సజీవన్ క్రీస్తు మరణ విజయం గురించి బోధించారు. బిషప్ చర్చి: ఫాదర్ గోరంట్ల జాన్వేషు దైవసందేశం అందించగా, సీఎస్ఐ చర్చిలో బిషప్ సంతోష్ కుమార్ ఆరాధనలో పాల్గొన్నారు. హోరేబు, హోసన్నా మందిరాలు: సంసోనన్న మరియు ఫ్రెడ్డి పాల్ క్రీస్తు పునరుత్థాన సందేశాన్ని వినిపించారు. కీర్తనలతో మార్మోగిన మందిరాలు: ప్రతి ప్రార్థనా మందిరంలో ప్రత్యేక గాయక బృందాలు సంగీత వాయిద్యాల మధ్య ఆలపించిన ఈస్టర్ ప్రత్యేక గీతాలు భక్తులలో ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని నింపాయి. క్రీస్తు సమాధిని స్త్రీలు మొట్టమొదట చూసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ నిర్వహించిన ఈ వేడుకల్లో వేలాదిమంది భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు:ఈవో





**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రానికి దైవదర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం కొరకు వేసవి కాలం అన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈవో మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో దృష్టిలో ఉంచుకుని భక్తులకు చలువ పందిళ్లు, కొబ్బరి పీచు మ్యాట్లు ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తుల కోసం నీడను ఏర్పాటు చేసిన ఈవో, అధికారులకు భక్తులు కృతజ్ఞతలు తెలుపుతూ.. సంతృప్తి వ్యక్తం చేశారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు





**నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# రసవత్రంగా సాగిన బండలాగుడు పోటీలు




**సి బెళగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 5**

సి బెలగల్ మండలం కిష్టదొడ్డి గ్రామంలో జరుగుతున్న శ్రీ కోన వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవాలను పురస్కరించుకునిఆదివారం నిర్వహించిన ఆరు పళ్ళ విభాగం బండలాడుగు పోటీలు రసవత్తరంగా సాగాయి. జిల్లా నుంచే ఇతర జిల్లాల నుంచి వచ్చిన 14 జతలు ఎడ్లు పోటీలో తలపడ్డాయి.ఇందులో జి నల్లారెడ్డి రాయపురం గ్రామం గట్టు మండలం గద్వాల జిల్లా 4572.9 అంగుళాలు లాగి మొదటి స్థానంలో నిలిచారు.భద్ర విజయ్ భాస్కర్ అండ్ బ్రదర్స్ జత 4137.9 అంగుళాలు లాగి రెండో స్థానంలో కైవసం చేసుకున్నారు.దొడ్డి హనుమంతు చిన్న నేలటూరు గ్రామం గోనెగండ్ల మండలం కర్నూలు జిల్లా వాస్తవుల ఎద్దుల జత3750 అడుగుల దూరాన్ని లాగి మూడవ బహుమతి గెలుచుకున్నారు.జనార్ధన్ సౌలాలి గ్రామం మంత్రాలయం మండలం , కర్నూలు జిల్లా వారి ఎద్దుల జత3653.5 అంగుళాల దూరాన్ని లాగి నాలుగోస్థానంలో నిలిచారు.ఎల్ల స్వామి ఇటిక్యాల పాడు గ్రామం ఉండవెల్లి మండలం జోగులాంబ గద్వాల జిల్లా వారి ఎద్దుల జత 3454.5 అంగుళాల దూరాన్ని లాగి 5వ స్థానంలో నిలిచారు. గోవిందు హైరాజు డి కోటకొండ గ్రామం ఆస్పరి మండలం కర్నూలు జిల్లా వారి ఎద్దుల జత 3312.8 అంగుళాల దూరాన్ని లాగి ఐదవ స్థానం కైవసం చేసుకున్నారు.ఎద్దుల బండలాగుడు బలపదర్శనలో గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు దాతల సహకారంతో మొదటి బహుమతి జూలకంటి శేఖర్ రెడ్డి రూ.40వేలు అందజేశారు,రెండవ బహుమతి శ్రీ కోన వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారు రూ.30 వేల రూపాయలు అందజేశారు, మూడవరూ.20వేలు,నాలుగో బహుమతి రాజశేఖర్



చేతుల మీదుగా . 1016 రూపాయలు అందజేశారు.ఐదవ బహుమతి గొల్ల రామదాసు చేతుల మీదుగా 6 వేల రూపాయలు.ఆరవ బహుమతిగా 5 వేల రూపాయలు శ్రీనివాసు చేతుల మీదుగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎద్దుల యజమానులకు బహుమతులు అందజేశారు.

# కర్నూలు నగరపాలకలో బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు

**అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలి**

**నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మేనేజర్ యన్.చిన్నరాముడు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానిగా సేవలందించిన డా.బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజంలో సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఈఈ శ్రీనివాసన్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, సిబ్బంది, పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా బీజేపీ వేడుకలు

**నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**




బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు తెలిపారు. సోమవారం ఉదయం జిల్లా కేంద్రంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొంటూ పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా మొత్తం మీద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు నాయకత్వంలో జరిగే ఈ వేడుకల్లో జిల్లా సీనియర్ నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, మోర్చా అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని పండుగ వాతావరణంలో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అభిరుచి మధు పిలుపునిచ్చారు.

# కొలిమిగుండ్లలో ఘనంగా బాబు జగజ్జివన్ రావు జయంతి వేడుకలు

**కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-**



పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం ఇటిక్యాల గ్రామం కస్తూరి భాయ్ గాంధి స్కూల్ ఎదురుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలవేసి తనను ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణి చేయడం జరిగినది.ఏపీ ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో జరిగినది.ముఖ్య అతిధులుగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఇంచార్జి నాగేంద్ర మాదిగ పాల్గొన్నారు. ఏపీ ఎమ్మార్పీఎస్ మండల ఉప అధ్యక్షుడు చిన్న దస్తగిరి,, మండల అధ్యక్షుడు కార్తీక్,, యూత్ లీడర్ నాగ మల్లికార్జున,, మెకానిక్ చంటి, కంభగిరి స్వామి, నాగేంద్ర, వీ. నాగశివ, నరసింహా, తదితరులు పాల్గొనడం జరిగింది.

## హోరాహోరీగా బండలాగుడు పోటీలు



**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండలంలోని చిన్నకంబాలూరు గ్రామంలో ఆదివారం వృషభములకు బండలాగుడు పోటీలు హోరాహోరీగా నిర్వహించారు. ఈస్టర్ పండుగ సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీలలో ఆరు జతల వృక్షభములు పాల్గొన్నాయి. ఈ పోటీలలో గెలుపొందిన వృషభములకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు. అలాగే సోమవారం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## నలుగురు విద్యుత్ ఆపరేటర్లు తొలగింపు



**రుద్రవరం. పల్లె వెలుగు :**

రుద్రవరం మండలంలో ని నాలుగు విద్యుత్ సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న 4 గురుఆపరేటర్లను విద్యుత్ ఉన్నత అధికారులు తొలగించినట్లు ఏఈ రాజశేఖర్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎల్లా వత్తుల సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్ హరి, చిన్న కంబలూరు సబ్ స్టేషన్ లో పెద్దిరెడ్డి, ఆలమూరు సబ్ స్టేషన్ లో నరసింహ నాయక్, హరినగరం సబ్ స్టేషన్లో ఆంజనేయులు లను ఉద్యోగంలో చేరిన సమయంలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగంలో చేరారని గుర్తించి వారిని తొలగిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఏఈ తెలిపారు.

## పికప్ ఆనకట్ట వద్ద కుందులో పడి బాలిక మృతి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 5:**



బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు పికప్ ఆనకట్ట వద్ద జరిగిన ప్రమాదంలో షబానా(10) అనే బాలిక కుందులో పడి మృతి చెందింది ఆదివారం నంద్యాల మండలం కొట్టాల గ్రామానికి చెందిన షేక్ సుభాన్ భాష తమ కుటుంబ సభ్యులతో బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్లపల్లి గ్రామంలో నిశ్చితార్థ కార్యక్రమానికి వచ్చారు. నిశ్చితార్థం అనంతరం ఆదివారం సాయంత్రం సంతదటూరు పికప్ ఆనకట్టను చూసేందుకు కుటుంబ సభ్యులతో అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలో సుభాన్ భాష కూతురు షబానా ఆడుకుంటూ కుందునదిలో పడిపోయింది. ఈ విషయాన్ని గమనించిన తల్లిదండ్రులు షబానా నీటిలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే షబానాను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే షబానా మృతి చెందింది. ఈ సంఘటనతో కుటుంబ సభ్యులలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## 'కింగ్ బుద్ధ' శాంతి సందేశం

**మహ్మదాబాద్, ఏప్రిల్ 5 పల్లెవెలుగు :**



కింగ్ బుద్ధ' చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నామని, ప్రపంచవ్యాప్తంగా 100 భాషలకుపైగా విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు చిత్ర దర్శకుడు, నిర్మాత సత్యారెడ్డి. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ వేడుకలో 'కింగ్ బుద్ధ వీ వాంట్ వరల్డ్ పీస్' అనే టైటిల్‌సాంగ్‌ను శ్రీలంక బుద్ధిజం రిలీజియన్స్ మంత్రి డాక్టర్ సునీల్ సేనేని విడుదల చేశారు. 'కింగ్ బుద్ధ' చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నామని, ప్రపంచవ్యాప్తంగా 100 భాషలకుపైగా విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు చిత్ర దర్శకుడు, నిర్మాత సత్యారెడ్డి. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ వేడుకలో 'కింగ్ బుద్ధ వీ వాంట్ వరల్డ్ పీస్' అనే టైటిల్‌సాంగ్‌ను శ్రీలంక బుద్ధిజం రిలీజియన్స్ మంత్రి డాక్టర్ సునీల్ సేనేని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ఈ సినిమా ద్వారా ప్రపంచశాంతి కోసం సత్యారెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. శ్రీలంకలో ఈ సినిమా షూటింగ్‌కు అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు.

# ఘనంగా పునరుత్థాన పండుగ వేడుకలు





**రుద్రవరం.పల్లె వెలుగు :**

మండలంలోని క్రైస్తవులు ఆదివారం పునరుత్తాన పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఆదివారం ఈస్టర్ పండుగ సందర్భంగా మండల పరిధిలోని పెద్ద కంబలూరు, బీరవోలు, పేరూరు ,నరసాపురం, తిమ్మనపల్లి ,మందలూరు, చందలూరు, చిన్న కంబలూరు, రుద్రవరం తదితర గ్రామాలలో క్రైస్తవ సోదరులు ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో రెవరెండు సురేష్ బాబు ఈస్టర్ పండుగ విశిష్టతను క్రైస్తవ సంఘస్తులకు వివరిస్తూ లేఖనాల నెరవేర్పుకై ఏసుక్రీస్తు మానవ రూపంలో ఈ లోకానికి వచ్చి సర్వమానవాళి రక్షణార్థమై ఆయన సిలువలో మృతి చెంది మూడవ దినమున ఆయన తిరిగి పునరుత్థానుడు అయ్యాడని అంటే మృతి చెంది తిరిగి లేచినాడని అర్థమన్నారు. దీంతో లేఖనాల నెరవేర్పు జరిగిందన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా చిన్నకంబలూరు గ్రామంలో క్రైస్తవ సోదరులు రాష్ట్రస్థాయి లో



వృషభ రాజములకు బండలాగుడు పోటీలను నిర్వహించారు. క్రైస్తవ సోదరులు వసంతోత్సవాన్ని నిర్వహించు కున్నారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# రోటరీ క్లబ్ సేవలు ప్రశంసనీయం





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 5 పల్లెవెలుగు**

కిడాంబి బద్రి నారాయణస్వామి రోటరీ క్లబ్ సమాజానికి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అహోబిలం మఠం మేనేజర్ కిడాంబి బద్రి నారాయణస్వామి అన్నారు ఆదివారం నాడు పట్టణంలోని రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పోలే పల్లె సత్యనారాయణ బైసాని రవి ప్రకాష్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది అనంతరం శ్రీ అహోబిలం మఠం మేనేజర్ కిడాంబి బద్రి నారాయణస్వామిని రోటరీ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి మఠం మేనేజర్ ప్రముఖులు కిడాంబి బద్రి నారాయణ స్వామి, సామాజిక సేవ తదితర అంశాలపై కెనడి యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది అందులో భాగంగా సన్మాన గ్రహీత బద్రి నారాయణస్వామిని అధ్యక్ష కార్యదర్శులు రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు శంకర్ రెడ్డి పాపిరెడ్డి బ్యాంకు బాలిరెడ్డి, టీఎంసీ వేణుగోపాల్ న్యాయవాది సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి బద్రి శెట్టి సత్యనారాయణ, శబరీష్ సత్యం, వై సురేష్ కుమార్ చంద్ర సేన మా టీవీ ప్రసాద్ కలసి ప్రత్యేకంగా ఆహ్వానించి క్లబ్బు ఆధ్వర్యంలో శాలువలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అహోబిలం మఠం అతిథి గృహం మేనేజర్ బద్రి నారాయణస్వామి గురించి ఆయన చేసిన సేవ కార్యక్రమాలు గురించి తెలుసుకొనికెనడీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం మంచి పరిణామము ఇలాగే మరిన్నిసేవా కార్యక్రమంలోవారు ముందుండాలని రోటరీ క్లబ్ తరపున ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత బద్రి నారాయణస్వామి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన రోటరీ క్లబ్ సేవలు అసమానమని అలాగే ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అన్ని విభాగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తుందని రోటరీ క్లబ్ అంటేనే సేవా రోటరీ క్లబ్ ఇలాగే ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆశిస్తున్నానని ఆయన అన్నారు తనకు గౌరవ డాక్టరేట్ మీ అందరి అభిమానులతో అహోబిలం తదితర ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమంలో చేశామన్నారు. గుర్తించి తనకి డాక్టర్ ఇవ్వడం శ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు అని ఆయన పేర్కొన్నారు. తనను సన్మానించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# చౌదర్‌పల్లిలో 220క్వింటాళ్ల పాడైన నూకల బియ్యం

**మహ్మదాబాద్, ఏప్రిల్ 5 పల్లెవెలుగు :**

రేషన్ బియ్యంలో పురుగులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు ప్రజలకు పురుగుల పట్టి న రేషన్ బియ్యం ఇచ్చి ప్రజా ఆగ్రహానికి గురువుతున్నారు. మండలంలోని చౌదర్‌పల్లి రేషన్ షాపునకు శుక్రవారం 220 క్వింటాళ్ల రేషన్ బియ్యం వచ్చాయి. శనివారం లబ్ధిదారులకు బియ్యం ఇవ్వడానికి సంచులు తీయగా అందులో పురుగులు, నూకలే కనిపిస్తున్నాయని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడునెలల బియ్యం ఒకేసారి ఇస్తున్నారు.. తినలేక ఆకలితో చావాలంటూ లబ్ధిదారుల ఆగ్రహం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు ప్రజలకు పురుగుల పట్టి న రేషన్ బియ్యం ఇచ్చి ప్రజా ఆగ్రహానికి గురువుతున్నారు. మండలంలోని చౌదర్‌పల్లి రేషన్ షాపునకు శు క్రవారం 220 క్వింటాళ్ల రేషన్ బియ్యం వచ్చాయి. శనివారం లబ్ధిదారులకు బియ్యం ఇవ్వడానికి సంచులు తీయగా అందులో పురుగులు, నూకలే కనిపిస్తున్నాయని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడునెలల బియ్యం ఒకేసారి



ఇస్తున్నారు..అం దులో పురుగులు ఉంటే ఎలా తినాలని ప్రశ్నిస్తున్నారు. 35 కిలోల రేషన్ బియ్యంలో 10కిలోల నూకలు ఉంటున్నాయని ప్రజలు ఆరోపించారు. ఇలాంటి బియ్యం పశువులు కూడా తినలేవని ప్రజలు ఎలా తింటారని కొందరు బియ్యం తీసుకోకుండానే తిరిగి వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. గత్యంతరం లేక తప్పని పరిస్థితుల్లో కొంతమంది అలాగే తీసుకెళ్లినట్లు వారు పేర్కొన్నారు. పాత స్టాక్ సంచులను పంపించడం వల్లే ఇలా పురుగులు ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. మూడు నెలలు పురుగుల బియ్యం తినలేక ఆకలితో చావాలా అంటూ కొంతమంది గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి బియ్యంతో ఏమి చేయాలి. పురుగులు, నూకలు ఉన్న బి య్యం ఇస్తే ఈ బియ్యం ఏమి చేయాలని బర్రెలకు దాణా పె డ్తే కూడ తినలేవు. ఇలాంటి బి య్యం గవర్నమెంట్ ఎలా ఇ స్తుంది. ఇలాంటి బియ్యం పశువులు కూడా తినలేవని ప్రజలు ఎలా తింటారని కొందరు బియ్యం తీసుకోకుండానే తిరిగి వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. గత్యంతరం లేక తప్పని పరిస్థితుల్లో కొంతమంది అలాగే తీసుకెళ్లినట్లు వారు పేర్కొన్నారు. పాత స్టాక్ సంచులను పంపించడం వల్లే ఇలా పురుగులు ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. మూడు నెలలు పురుగుల బియ్యం తినలేక ఆకలితో చావాలా అంటూ కొంతమంది గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి బియ్యంతో ఏమి చేయాలి. పురుగులు, నూకలు ఉన్న బి య్యం ఇస్తే ఈ బియ్యం ఏమి చేయాలని బర్రెలకు దాణా పె డ్తే కూడ తినలేవు. ఇలాంటి బి య్యం గవర్నమెంట్ ఎలా ఇ స్తుంది. ఏ సంచి తెరిచి చూ సి నా పురుగులు, నూకలే కనిపిస్తున్నాయి. ఇలాంటి బియ్యం వండి పిల్లలకు ఎలా పెట్టాలి ఆకలితో పిల్లల కడుపు మాడ్చాల్సి వస్తుంది.

# కలసపాడులో భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహణ





**కలసపాడు, ఏప్రిల్ 5 (పల్లె వెలుగు)**

మండలంలోని సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పీజి పరిశుద్ధ పేతురు – పరిశుద్ధ పౌలు పట్టణ దేవాలయంలో ఈస్టర్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు మహదానందంతో, భక్తిపారవశ్యంతో ఈస్టర్ వేడుకలను జరుపుకుంటుండగా, కలసపాడులో కూడా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా రెవరెండ్ సింగమల ఆశిష్ గాబ్రియేల్ మాట్లాడుతూ, "పునరుజ్జీవానికి గుర్తు, మరణంపై యేసుక్రీస్తు సాధించిన విజయానికి ప్రతీక ఈస్టర్ పండుగ" అని పేర్కొన్నారు. శుభ శుక్రవారం నాడు యెరూషలేములోని కల్వరికొండపై యేసుక్రీస్తు తన ప్రాణాన్ని సమస్త మానవాళి పాపపరిహారార్థం అర్పించారని, మరణించిన మూడవ రోజు ఆయన పునరుత్థానం చెంది జీవించారని వివరించారు. బైబిల్ ప్రకారం సమాధి ముందు ఉన్న రాయి తొలగించబడటం వెనుక ఉన్న ఆధ్యాత్మిక అర్థాన్ని కూడా ఆయన వివరించారు. యేసుక్రీస్తు సర్వశక్తిమంతుడైనందున రాయి లేకుండానే బయటకు రావచ్చని, అయితే విశ్వాసులు సమాధిలోనికి వెళ్లి చూసేందుకు ఆ రాయిని తొలగించారని తెలిపారు. "అయన ఇక్కడ లేడు, తాను చెప్పినట్లు లేచి యున్నాడు" (మత్తయి 28:6) అనే వాక్యం క్రైస్తవ విశ్వాసానికి బలమైన పునాది అని అన్నారు. ఈస్టర్ వేడుకల్లో భాగంగా ప్రోసెషన్ క్రాస్‌తో గురువులు, భక్తులు భక్తిగీతాలు ఆలపిస్తూ దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం రెవరెండ్ సింగమల ఆశిష్ గాబ్రియేల్, రెవరెండ్ అక్కిదాసరి విజయకుమార్ ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున స్త్రీల మైత్రి సభ్యులు దేవాలయంలోని పరిశుద్ధ స్థలాన్ని, సిలువను, బల్ల ప్రాంతాన్ని పూలతో అలంకరించి సుగంధ ద్రవ్యాలు చల్లారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్బిటర్ రెవరెండ్ సింగమల ఆశిష్ గాబ్రియేల్, రెవరెండ్ అక్కిదాసరి జాన్సన్ విజయ్ కుమార్, కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు, స్త్రీల మైత్రి సభ్యులు, యూత్ సభ్యులు మరియు అనేక మంది విశ్వాసులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలు కొనసాగించాలి



## ఎస్సీ, ఎస్టీ, అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ.

**మహబూబాబాద్, ఏప్రిల్ 05 (పల్లె వెలుగు)**

జిల్లా కేంద్రంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



మాట్లాడుతూ బీహార్ లోని చిన్న కుగ్రామంలో జన్మించిన డా.బాబు జగ్జీవన్ రామ్ దేశానికి కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా తన అమూల్యమైన సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. ప్రతి ఒక్కరూ కృషి, పట్టుదలతో సాధన చేస్తే విజయం సాధ్యమవుతుందని నిరూపించిన గొప్ప వ్యక్తి డా.బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, సామాజిక న్యాయం కోసం, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ ఏర్పాటు, వర్గీకరణ తదితర అంశాలపై దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని తెలిపారు. నేటి తరాలకు డా. బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమనీ, యువత ఆయన బాటలో పయనించి అభివృద్ధిలో జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, ప్రతి ఒక్కరికి ఉన్నతమైన విద్యను అందించాలనే ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టిందని,



తద్వారా కులరహిత సమాజం ద్వారా ఉన్నత విద్యను అభ్యసించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లాలోని వెనుకబడిన వర్గాలకు ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వంచే కల్పించే ప్రతి అభివృద్ధి పథకాలను అందించడమే జిల్లా యంత్రాంగం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అంతకుముందు వివిధ సంఘాల ప్రతినిధులు, ఆర్డీవో, జిల్లా అధికారులు రైల్వే స్టేషన్ ముందు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు దేశి రామ్ నాయక్, సబిత, రాజేంద్రప్రసాద్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కమిటి సభ్యులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కార్యాలయంపై దాడి ప్రజాస్వామ్యంపై దాడి

**ఆలేరు టౌన్, ఏప్రిల్ 5 : (పల్లె వెలుగు)**

ప్రజా ఆస్తుల ధ్వంసంగా పరిగణించాలి..! ఆలేరు టౌన్, ఏప్రిల్ 5 : గజ్వేల్‌లోని కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అభివర్ణించారు. గజ్వేల్‌లోని కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అభివర్ణించారు. గజ్వేల్ క్యాంప్ కార్యాలయంపై దాడిని నిరసిస్తూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ సైనికులతో కలిసి ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ధ్వంసం చేయడం అంటే ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడమే అని ఆమె కాంగ్రెస్ సర్కార్ పై ధ్వజమెత్తారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాదులోని బేగంపేటలో క్యాంప్ కార్యాలయానికి ప్రగతి భవన్‌గా నామకరణం చేశారని, రాష్ట్రానికి ఎవరు సీఎం అయినా భవన్‌లో ఉండే విధంగా ఏర్పాటు చేస్తే, ఈరోజు రేవంత్ రెడ్డి అందులో ఉండడానికి నామోషీగా భావించి, ఆ భవన్నా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి సీతక్క కోసం ఏర్పాటు చేశారని గొంగిడి సునీత మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కూడా క్యాంప్ కార్యాలయానికి రాకుండా రేవంత్ రెడ్డి అడుగుజాడల్లోనే నడుస్తున్నారని ఆమె ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు వందల కోట్లు వెచ్చించి.. తమ సొంత ఇళ్ల చుట్టూ పటిష్టమైన కంచె నిర్మించుకొని ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని ఆమె కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. గజ్వేల్ క్యాంప్ ఎదుట నిరసన తెలుపుతూ వంద మంది కాంగ్రెస్ గుండాలు క్యాంప్ కార్యాలయంలోకి చొరబడి కేసీఆర్ ఫోటోను తొలగించి అక్కడ రేవంత్ రెడ్డి ఫోటో పెట్టడం సమంజసమైన అని కాంగ్రెస్ నాయకులను ఆమె ప్రశ్నించారు. అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు పథకం ప్రకారం నిర్వహించిన దాడి అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా .. ముందు మీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్యాంపు కార్యాలయాల్లో ఉంటున్నారా లేదా తెలుసుకోవాలని ఆమె నాయకులను హెచ్చరించారు. బీఆర్ఎస్ జోలికి వస్తే ఉక్కు పాదంతో అణచివేస్తామని ఆమె తేల్చి చెప్పారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను యాదాద్రి ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, సీఐ శంకర్ గౌడ్, ఆలేరు ఎస్సై వినయ్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరసన కార్యక్రమంలో పట్టణ గుండాలు క్యాంప్ కార్యాలయంలోకి చొరబడి కేసీఆర్ ఫోటోను తొలగించి అక్కడ రేవంత్ రెడ్డి ఫోటో పెట్టడం సమంజసమైన అని కాంగ్రెస్ నాయకులను ఆమె ప్రశ్నించారు. అధికార మదంతో



కాంగ్రెస్ నాయకులు పథకం ప్రకారం నిర్వహించిన దాడి అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా .. ముందు మీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్యాంపు కార్యాలయాల్లో ఉంటున్నారా లేదా తెలుసుకోవాలని ఆమె నాయకులను హెచ్చరించారు. బీఆర్ఎస్ జోలికి వస్తే ఉక్కు పాదంతో అణచివేస్తామని ఆమె తేల్చి చెప్పారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను యాదాద్రి ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, సీఐ శంకర్ గౌడ్, ఆలేరు ఎస్సై వినయ్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరసన కార్యక్రమంలో పట్టణ మౌనిక, హరీష్, బీజన్న, కల్యాణి, మధు, యాట శివ, మాజీ ఏఎంసి చైర్మన్ గ్యాలపాక నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు ఆడేపు బాలస్వామి, పత్తి వెంకటేష్, గుండె సంపత్, పూల శ్రవణ్, మోర్తాల రమణారెడ్డి, అజయ్, ఎండీ ఫయాజ్, ఎండీ జమాల్, బాలరాజు, ప్రశాంత్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన హైకోర్టు 2027 నాటికి నిర్మాణం పూర్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 05 (పల్లె వెలుగు)**



రాజేంద్రనగర్‌లో జోన్– భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన. 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద న్యాయస్థాన సముదాయం. రాష్ట్రవ్యాప్తంగా మరో 49 కోర్టుల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన సముదాయం పనులు 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన హైకోర్టు జోన్– భవన సముదాయం శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రారంభించగా, పలువురు గౌరవ సుప్రీంకోర్టు మరియు హైకోర్టు న్యాయమూర్తులు ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కేవలం హైకోర్టు భవనమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో మరో 49 కోర్టులు మరియు నివాస భవనాల నిర్మాణ ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టిందని వెల్లడించారు. 2023 డిసెంబర్‌లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకున్న అత్యంత కీలకమైన నిర్ణయాలలో నూతన హైకోర్టు భవన నిర్మాణ నిర్ణయం ఒకటి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ బృహత్తర ప్రాజెక్టు కోసం రాజేంద్రనగర్ ప్రాంతంలో 100 ఎకరాలకు పైగా భూమిని కేటాయించామని ఆయన తెలిపారు. ప్రస్తుతం జోన్–లో నిర్మాణ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని, తాజాగా జోన్– కింద న్యాయమూర్తులు మరియు సిబ్బంది నివాస భవనాలకు శంకుస్థాపన జరిగిందని పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి అన్ని పనులను పూర్తి చేసి, ఈ అత్యాధునిక భవన సముదాయాన్ని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థకు అవసరమైన అత్యుత్తమ వసతులను కల్పించడం కార్యనిర్వాహక వ్యవస్థ యొక్క బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. రాబోయే కాలంలో ఈ నూతన హైకోర్టు భవనం దేశంలోనే అతిపెద్ద మరియు ఆధునిక వసతులు కలిగిన న్యాయస్థానాలలో ఒకటిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ మరియు న్యాయవ్యవస్థ పరస్పర గౌరవం మరియు సహకారంతో పనిచేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సామాన్య పౌరులకు న్యాయం లభించే చివరి వేదిక కోర్టులేనని, అటువంటి పవిత్రమైన ప్రాజెక్టులో భాగస్వామి కావడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచేలా, అత్యున్నత ప్రమాణాలతో ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్నామని, ఇది కేవలం ఒక భవనం మాత్రమే కాదని, న్యాయానికి ప్రతిరూపమని ఆయన కొనియాడారు. ప్రజాస్వామ్యంలో శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ మరియు న్యాయవ్యవస్థ పరస్పర గౌరవం మరియు సహకారంతో పనిచేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సామాన్య పౌరులకు న్యాయం లభించే చివరి వేదిక కోర్టులేనని, అటువంటి పవిత్రమైన ప్రాజెక్టులో భాగస్వామి కావడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచేలా, అత్యున్నత ప్రమాణాలతో ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్నామని, ఇది కేవలం ఒక భవనం మాత్రమే కాదని, న్యాయానికి ప్రతిరూపమని ఆయన కొనియాడారు. పేదలు, అణగారిన వర్గాలు మరియు బలహీన వర్గాల కోసం ఈ నూతన హైకోర్టు భవనం న్యాయం మరియు ప్రజాస్వామ్యానికి చిహ్నంగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టు భవనాన్ని నిర్మించడం అంటే అన్ని వర్గాల ప్రజలకు న్యాయాన్ని అందించే ఒక పవిత్ర స్థలాన్ని సృష్టించడమేనని ఆయన అభివర్ణించారు. దేశంలోని అత్యుత్తమ న్యాయ కోవిదుల సమక్షంలో ఈ కార్యక్రమం జరగడం విశేషమని, ఇది ప్రజాస్వామ్య విలువల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుతోందని చెప్పారు. ఈ చారిత్రాత్మక సందర్భం హైదరాబాద్ నగరానికి గర్వకారణమని, రాబోయే వంద సంవత్సరాల పాటు ప్రజల అవసరాలను తీర్చే విధంగా ఈ మైలురాయి సంస్థ నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పేదలు, అణగారిన వర్గాలు మరియు బలహీన వర్గాల కోసం ఈ నూతన హైకోర్టు భవనం న్యాయం మరియు ప్రజాస్వామ్యానికి చిహ్నంగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టు భవనాన్ని నిర్మించడం అంటే అన్ని వర్గాల ప్రజలకు న్యాయాన్ని అందించే ఒక పవిత్ర స్థలాన్ని సృష్టించడమేనని ఆయన అభివర్ణించారు. దేశంలోని అత్యుత్తమ న్యాయ కోవిదుల సమక్షంలో ఈ కార్యక్రమం జరగడం విశేషమని, ఇది ప్రజాస్వామ్య విలువల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుతోందని చెప్పారు. ఈ చారిత్రాత్మక సందర్భం హైదరాబాద్ నగరానికి గర్వకారణమని, రాబోయే వంద సంవత్సరాల పాటు ప్రజల అవసరాలను తీర్చే విధంగా ఈ మైలురాయి సంస్థ నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.న్యాయ వ్యవస్థ బలోపేతం కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలు రాష్ట్రంలో సుపరిపాలనకు సంకేతమని ముఖ్యమంత్రి తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న 49 కోర్టులు జిల్లా మరియు మండల స్థాయిలలో న్యాయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తాయని ఆయన వివరించారు. రాజేంద్రనగర్‌లోని ఈ విస్తారమైన సముదాయం అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలతో రూపుదిద్దుకుంటోందని, దీనివల్ల న్యాయవాదులకు మరియు కక్షిదారులకు మెరుగైన వాతావరణం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు గడువులోగా పూర్తి చేసేలా పనులను నిరంతరం పర్యవేక్షిస్తామని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. న్యాయవ్యవస్థ యొక్క స్వతంత్రతను గౌరవిస్తూనే, అవసరమైన అన్ని వనరులను సమకూర్చడంలో ప్రభుత్వం వెనకాడబోదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నూతన ప్రాంగణం తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేస్తుందని ఆయన అన్నారు. న్యాయం కోసం వేచి చూసే బాధితులకు త్వరితగతిన పరిష్కారాలు లభించేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఈ భవన సముదాయంలో అనుసంధానం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు మరియు ఇతర ఉన్నతాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, తెలంగాణ అభివృద్ధిలో న్యాయవ్యవస్థ పాత్రను కొనియాడారు. ఈ బృహత్ కార్యం విజయవంతంగా పూర్తి కావాలని ఆయన ఆకాంక్షించారు.

# జగ్జీవన్ రామ్ జయంతి.. నివాళులు అర్పించిన బండి సంజయ్

**సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్**

**కరీంనగర్ మంచిర్యాల చౌరస్తా వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి**

**యువత ఆయన ఆదర్శాలను పాటించాలని కేంద్ర మంత్రి పిలుపు**

**కరీంనగర్, ఏప్రిల్ 05 (పల్లె వెలుగు)**

భారత మాజీ ఉపప్రధాని, సామాజిక విప్లవకారుడు బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు కరీంనగర్ జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నగరంలోని మంచిర్యాల చౌరస్తాకు చేరుకుని, అక్కడ ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజకీయ చరిత్రలో అణగారిన వర్గాల గొంతుకగా, సామాజిక న్యాయం కోసం తన జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడి సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. దేశాభివృద్ధిలో జగ్జీవన్ రామ్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని ఆయన గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వంలో సుమారు 29 ఏళ్ల పాటు సుదీర్ఘకాలం మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్, దేశ సేవయే పరమ ధర్మంగా భావించి పనిచేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కొనియాడారు. ఆయన హయాంలో తీసుకువచ్చిన అనేక సంస్కరణలు నేటికీ దేశాభివృద్ధికి పునాదులుగా ఉన్నాయని పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ గారు చూపిన మార్గం, ఆయన అనుసరించిన



విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రస్తుత తరం యువత ఆయన జీవిత చరిత్రను చదివి, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మరియు డిప్యూటీ మేయర్ సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు. వీరందరూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశానికి ఆయన అందించిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా వక్తలు స్మరించుకున్నారు. వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు, సామాజిక కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున హాజరై జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నగరంలోని ప్రధాన కూడళ్లన్నీ జగ్జీవన్ రామ్ స్మరణతో మార్మోగాయి. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని పలువురు కార్పొరేటర్లు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని వారు ప్రతిజ్ఞ చేశారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. జయంతి సందర్భంగా నగరంలో పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. మొత్తంమీద, కరీంనగర్ గడ్డపై బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు రాజకీయాలకతీతంగా ఐక్యమత్యంతో జరిగాయి. ఆ మహనీయుడి ఆశయ సాధనలో భాగస్వాములవుతామని నాయకులు స్పష్టం చేశారు.

## జగ్జీవన్ రామ్ జయంతి: నివాళులర్పించిన భట్టి విక్రమార్క

**ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి**

**దేశ ప్రజాస్వామ్య పునాదుల బలోపేతంలో ఆయన పాత్ర చిరస్మరణీయం**

**సామాజిక సమానత్వం కోసం జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం**

**ఖమ్మం, ఏప్రిల్ 05 (పల్లె వెలుగు)**

